తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
20 సెప్టెంబర్ 2025
పేజీలు : 10
Follow :

# అందని ద్రాక్షగా పశువైద్యం

**డాక్టర్ అండదండలతో ప్రవేట్ వ్యక్తి దందా**

**ప్రైవేట్ వ్యక్తి చికిత్సలతో పాడి గేదెకు ప్రాణగండం**

**డప్పుర్‌లో పాడి రైతులకు తీరని కష్టాలు**







**న్యాల్ కల్, సెప్టెంబర్ 19, (జనం సాక్షి) :** అందరూ ఉన్న.. అల్లుని నోట్లో శని అన్న చందంగా మారింది మండలంలోని పశు వైద్య సేవలు. ఓ వైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపడుతుంది. పశుపోషకులకు రాయితీ ద్వారా రుణాలు అందించి ప్రోత్సాహాన్ని అందిస్తోంది. పశుపోషణను ఆధారంగా చేసుకుని పాడి రైతులు జీవనం సాగిస్తున్నారు. పశువులు రోగాలను బారిన పడకుండా అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రా ంగం చర్యలు చేపడుతూనే ఉంది. అందుకు భిన్నంగా న్యాల్ కల్ పశు వైద్యాధికారి చర్యలతో సరైన సమయంలో అవసరమైన ఆరోగ్య చికిత్సలు అందక మూగజీవాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

**డప్పుర్‌లో ప్రవేట్ వ్యక్తి చికిత్సతో పాడిగేదేకు ప్రాణగండం**

మండలంలోని డప్పుర్ గ్రామం, మమ్మద్ ఇర్ఫాన్‌కు చెందిన పాడి గేదె పక్షం రోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురైంది. గ్రామానికి చెందిన రమేష్, పాండుగౌడ్, గొల్ల విట్టల్‌లకు చెందిన పలు పాడి గేదెలు, మేకలు, గొర్రెలు అనారోగ్యానికి గురయ్యాయి. స్థానికంగా పశు వైద్య ఉపకేంద్రం ఉన్నప్పటికిని సేవలు అందించేందుకు వైద్యాధికారి లేకపోవడంతో ఉప కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న స్వీపర్ చేత చికిత్సలు చేయించుకో వాల్సిన పరిస్థితి నెలకొందని బాధిత పాడి రైతులు వాపోయారు. పలుమార్లు స్థానిక వైద్యాధికారి దృష్టికి తీసుకు వెళ్లిన సకాలంలో వైద్య సేవలు అందించకపోవడంతో మండలంలోని గుంజేటి గ్రామానికి చెందిన ఓ ప్రైవేట్ వ్యక్తి, పశు వైద్యాధికారి అండదండలతో మమ్మద్ ఫరీద్ చేత రూ:1000 నుంచి 1500 ఇచ్చి పలుమార్లు చికిత్సలు చేసుకున్నామని వాపోయారు, కొంతమేర నగదు చెల్లించి చికిత్సలు చేయించుకున్న ఫలితం లేకపోవడంతో స్థానిక వైద్యాధికారి సూచనల మేరకు కర్ణాటకలోని కంటాన్ ప్రాంతానికి వెళ్లి చికిత్సలు చేయించిన ఫలితం లేకుండా పోయింది. పాడి గేదే చన్నుకు మరింతగా ఇన్ఫెక్షన్ తోకడంతో మంగళవారం సాయంత్రం ఉన్నట్టుండి చన్ను ఉరీడి నేలవారింది. వైద్యాధికారుల నిర్లక్ష్యం, ప్రైవేట్ వ్యక్తి నిర్వహించిన చికిత్సల కారణంగానే పాడిగేదే మనుగడ ప్రాణ సంకటంగా మారిందని బాధిత రైతు మమ్మద్ ఇర్ఫాన్ వాపోయాడు. రూ:70, 80 వెల విలువగల గేదె.. పూటకు 4-5 లీటర్ల మేర పాలు ఇచ్చే గత వారం రోజులుగా పూటకు కనీసం 2 లీటర్ల పాలు సైతం ఇవ్వడంలేదని రైతు వాపోయాడు. స్థానిక పశు వైద్య ఉపకేంద్రానికి ప్రత్యేకంగా పశువుల డాక్టర్, సిబ్బందిని నియమించాలని బాధిత రైతుతో పాటు, పలువురు పాడి రైతులు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగానికి విన్నవిస్తున్నారు. మూగజీవాలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించే పశు వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వేగవంతం చేయాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచన**

**నాగర్ కర్నూల్ ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వేగవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సంబంధిత తహసీల్దార్ల వారీగా పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన సమస్యలపై విచారణ చేసి, భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను సమీక్షించారు. ప్రభుత్వ భూముల వివరాలు సక్రమంగా అప్‌డేట్ చేసి ఉంచాలని సూచించారు. 2002లో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఉన్న 189 పోలింగ్ కేంద్రాలు ప్రస్తుతం 270 కేంద్రాలుగా పెరిగిన నేపథ్యంలో, ఆయా కేంద్రాల్లోని ఓటర్ల జాబితాను సరిచూసి, మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్డీవోకు ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్రామాల వారీగా పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. 2002 ఓటర్ల జాబితాను ప్రస్తుత మిగతా 10లో..

# పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి



**- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)** పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర కింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని, అవసరం మేరకు గద్వాలలో రెండు, అలంపూర్‌లో ఒకటి చొప్పున మూడు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్టోబర్ మాసం చివరి వారం నుండి కొనుగోలు ప్రక్రియ మిగతా 7లో..



## హాస్టల్లల్లో వసతులు మెరుగుపరిచే దిశగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి):** జిల్లాలోని అన్ని సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠ శాలలో మౌలిక వసతులు మెరుగుపరిచే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. శుక్రవారం చేగుంట మండలంలో ఎస్సీ బీసీ సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థుల మౌలిక వసతులు, విద్యా సామర్థ్యాలు, నాణ్యమైన మెనూ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు వసతిగృహాల్లోమౌలిక వసతులపై మరమ్మతులు నిర్వహించి సౌకర్యాలు మెరుగుపరుచుటకు మిగతా 9లో..

# స్వచ్ఛత హీ సేవా ప్రచార పోస్టర్ విడుదల



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)** స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిన స్వచ్ఛత హీ సేవా 2025 ప్రచార పోస్టర్ ను శుక్రవా రం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లోజిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ విడుదల చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛా త్సవ్-పక్షోత్సవాలు 17వ సెప్టెంబర్ నుండి 2వ అక్టోబర్ వరకు కొనసాగనున్నా యని తెలిపారు. శ్రమదానం చేద్దాం,నిత్యం స్వచ్ఛ తని వారి పాటిద్దాం..! మన ఇళ్ళు - మన వాడ - మన ఊరు - మన ఆరోగ్యం కో సం..!" అని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి, సమూహం, విద్యార్థులు, మహిళా సంఘాలు ఈ కార్యాచరణలో భాగస్వాములై, గ్రామాల మొత్తం ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలి అని సూచించారు. ప్రతి గ్రామంలో వ్యర్థాల సేకరణ,పారిశుధ్య నిర్వహణ, శ్రామికుల సంక్షేమం, పర్యావరణ హిత పండుగల నిర్వహణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డిపిఓ నాగేంద్రం, హౌసింగ్ పీడి శ్రీనివాస్ రావు, ఎల్డియం శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు,ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులను సన్మానించిన బి గోపాలం

**కృష్ణ, సెప్టెంబర్ 19(జనం సాక్షి):**
రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం ఘనంగా సన్మానించారు. ఈనెల 14న మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ బాలికల ఎంపికలో కృష్ణ మండలం ముడుమల్ ఉన్నత పాఠశాల బాలికలు శిరీష, అంబిక, అక్షయ, త్రివేణి, వైశాలి పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం కృష్ణ మండల కేంద్రంలో జరుగుచున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్‌లో ఆ బాలికలను శాలువతో ఘనంగా సన్మానించి, అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలు ఈనెల 21 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలిక లను అందుకు కృషిచేసిన పిఈటి మీనా కుమారుని, కృష్ణ మండలం ఎంఈఓ నిజాముద్దీన్, బి.గోపాలం, ఉపాధ్యాయ బృందము, తల్లిదండ్రులు అభినందించారు.

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**ఉర్కొండ సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**
ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్షాద కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా 100 మందికి పైగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రక్తపు బొట్టు చాలా విలువైనదని, ఏదైనా దొరుకుతుంది గాని రక్తం దొరకదని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, రక్తదానంపై అపోహలు వీడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల లక్ష్మారెడ్డి, పరశురాం,బ్రహ్మచారి, శివ, ధర్మేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బందేల రామచంద్రారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి,కానుగుల బుచ్చయ్య, రాములు, సందీప్ కుమార్, కోమ్ము శీను, గోపి, మల్లేష్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ బాధ్యత స్వీకరించి హిమబిందు

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండలంలో ప్రస్తుతం పని చేస్తున్న ఎస్ఐ రామకృష్ణ గద్వాలకు విఆర్ఎస్ బదిలీ కాగా ఆ స్థానంలో బదిలీపై వచ్చిన హిమబిందు నూతన ఎస్సైగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై హిమబిందు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా శాంతి భద్రతల పరిరక్షణ కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో పరిశీలన చేసిన ప్రజలకు సరియైన విధంగా న్యాయం చేస్తానని ఎస్సై హిమబిందు తెలియజేశారు.




# బీవీఆర్ఐటీలో "ఇమాజిన్ జపాన్" పెయింటింగ్ పోటీ

**- సాంస్కృతిక మార్పిడి - విద్యార్థుల కళాత్మక ప్రతిభకు వేదిక**

**నర్సాపూర్, సెప్టెంబర్ 19(జనం సాక్షి):**
బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)లో "ఇమాజిన్ జపాన్" పేరిట నిర్వహించిన పెయింటింగ్ పోటీ విజయవంతంగా ముగిసింది. గ్రాడ్యుయేట్ స్టడీ అబ్రాడ్ సెంటర్ (జీఎస్ఏసీ), జపనీస్ భాషా విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ పోటీలో 67 మంది విద్యార్థులు పాల్గొని జపాన్ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధునిక ఆవిష్కరణలను ప్రతిబింబిస్తూ తమ కళా నైపుణ్యాన్ని కాన్వాస్‌పై ఆవిష్కరించారు. విద్యార్థుల చిత్రాలలో జపాన్ అందమైన ప్రదేశాలు, సాంస్కృతిక కట్టడాలు, సంప్రదాయాలు, ఆధునిక జీవన శైలులు ప్రతిఫలించాయి. ఈ కార్యక్రమానికి సాగా



యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. యుకియో నాగనో, కురుమే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ డా. షుచి టోరి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు జపాన్ విద్యా విధానం, సంస్కృతిపై లోతైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీవీఆర్ఐటీ డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ "విదేశాల్లో ఉన్నత విద్య అవకాశాలను అన్వేషించేటప్పుడు, అక్కడి సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం. అలాంటి దృష్టి కలిగిన మా చైర్మన్ శ్రీ కే.వి. విష్ణు రాజు గారి ఆలోచనలకే ఈ కార్యక్రమం ఒక ఉదాహరణ. ఈ పోటీలో వచ్చిన స్పందన పట్ల మేము ఆనందంగా ఉన్నాం. ఇలాంటి కార్యక్రమాలు విద్యా ర్థులలో ప్రపంచ దృక్పథాన్ని పెంచడంతో పాటు సాంస్కృతిక మార్పిడికి దోహదం చేస్తాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్యాసంస్థల డీన్ (ఆర్ అండ్‌డి) డా. రాజు ఏడ్ల, జీఎస్ఏసీ నుంచి శ్రీమతి కె. ప్రణీత, జపనీస్ ఉపాధ్యాయురాలు శ్రీమతి లవీనా అరోరా సమన్వయం వహించారు. కాలేజీ మేనేజర్ శ్రీ బాపిరాజు, సురేష్, పర్యవేక్షణలో ఈ వేడుక జరిగింది. వివిధ రాష్ట్రాల నుంచి, పేరొందిన యూని వర్సిటీల నుంచి, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు కూడా పాల్గొనడం విశేషం. విజేతలకు బహుమతులు అందజేసి వారి ప్రతిభను సత్కరించారు.

## 'స్వస్త్ నారి సశక్త్ పరివార్' ప్రారంభం



**మాగనూర్ సెప్టెంబర్ 19(జనం సాక్షి):**
మహిళల ఆరోగ్యం కోసం కొత్త కార్యక్రమం.నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా మహిళల ఆరోగ్యం కోసం కేంద్రం అమలు చేస్తున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్‌ను శుక్రవారం మాగనూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీవర్ అఫ్రోజ్ పాషా ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపు 15 రోజుల వరకు కొనసాగనుందనీ తెలిపారు. క్యాంపులో మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఈ క్యాంపును మహిళలందరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. కార్యక్రమంలో మాగనూర్ ఎంపీడీఓ శ్రీనివాస్, మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, నాయకులు శివారం రెడ్డి, బీజేపిఎం మండల నాయకులు భరత్ కుమార్ కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, డాక్టర్లు, ఎఎన్ ఎంలు, నర్సులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత చైతన్య యువజన పార్టీలో చేరిక




**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చక్రధర్ గౌడ్**

**నంగునూర్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**
నంగునూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు భారత చైతన్య యువజన పార్టీలో చేరారు. నంగునూర్ మాజీ మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివప్రసాద్ గౌడ్, మాజీ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి శ్యామ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారత చైతన్య యోజన పార్టీ రాష్ట్ర నాయకులు పూదగోని చక్రధర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు వారితో పాటు 30 మంది యువకులు కూడా పార్టీలో చేరడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడిన శివప్రసాద్ గౌడ్ ప్రజల పక్షాన ఉంటూ భారత చైతన్య యువజన పార్టీ పార్టీని ప్రజలోకి తీసుకెళ్తాము అని ప్రశ్నించే గొంతుకగా ప్రజల వెంట ఉంటూ పోరా డతాం అని తెలియజేశారు. ఈ నీచపు రాజకీయాలు చేసే నాయకుల ఆట కట్టిస్తాం అని తెలిపారు.

# హైలెవల్ బ్రిడ్జి రోడ్డు నిర్మించాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**
జూరాల ప్రాజెక్టు ప్రాంత గ్రామస్తులతో కలిసి రేవులపల్లి నుంచి నందిమల్ల వరకు హై లెవల్ బ్రిడ్జి రోడ్డు నిర్మించాలని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుక్రవారం గద్వాల మాజీ జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ ఇంచార్జ్ సరిత వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని రేవులపల్లి, చింతరేవుల, నర్సన్ దొడ్డి, ఏములోనిపల్లి, పెద్దపాడు, వానపల్లె, ఉప్పేరు తదితర గ్రామాల ప్రజల జూరాల ప్రాజెక్టు కోసం



భూములు, ఇండ్లు కోల్పోయమని, అదేవిధంగా పర్యాటక జూరాల ప్రాజెక్టు అభివృద్ధి చెందడానికి బృందావన్ గార్డెన్ ఏర్పాటు చేయడం జరిగిందని, గత జూన్ 28న రాష్ట్ర ప్రభుత్వం తరపున పర్యటనకు వచ్చిన సాగునీటి శాఖ మంత్రి జోగులాంబ గద్వాల జిల్లా రేవులపల్లి నుంచి వనపర్తి జిల్లా నందిమల్ల గ్రామం మధ్య హై లెవల్ బిర్జు రోడ్డు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, జులై 1న జారీ చేయడం జరిగిందని, 121.92 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అనివార్య కారణాల వల్ల జోగులాంబ గద్వాల జిల్లా కొత్తపల్లి గ్రామం నుంచి వనపర్తి జిల్లా జూరాల గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,ఇక్కడ వున్న కేటిదొడ్డి,గట్టు, ధరూర్ మండలాలతో పాటు కర్ణాటక ప్రజల రవాణా అవసరాలను ఈ ప్రాజెక్టు ఉపయోగిస్తున్నారని,ప్రభుత్వ భూమి 100 ఎకరాల వరకు ఉన్నదనీ, రాకపోకలకు అనువైన సౌకర్యాలు ఉంటాయని రేవులపల్లి నుంచి నందిమల్ల వరకు హై లెవల్ బిర్జు రోడ్డు నిర్మించాలని వినతిపత్రంలో జూరాల ప్రాజెక్టు ప్రాంత గ్రామ ప్రజలతో కలిసి సరిత కోరారు.దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి సమస్య త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారనీ ఆమె తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, ఆంజనేయులు, పోస్ట్ వెంకటయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, రాజు,గోపి, చంద్రన్న, కిష్టన్న,సుధాకర్,గజేంద్ర, ఆంజన్ కుమార్, శ్రీను,సతీష్ పాల్గొన్నారు.

# తెలంగాణ చౌరస్తాలో న్యాయవాదుల నిరసన




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ లో న్యాయ వాదిగా విధులు నిర్వర్తిస్తున్న సాయి కుమార్ అనే న్యాయవాదిపై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన విధుల బహిష్కరణ కార్యక్రమంలో భాగంగా మహబూబ్నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు నేతృత్వంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా విధులను బహిష్కరించారు. అందరూ కలిసి కోర్టు ప్రాంగణం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు మాట్లాడుతూ న్యాయ వాదులపై జరుగుతున్న దాడులకు ప్రత్యామ్నా యంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్నటువంటి న్యాయవాదుల పట్ల వారిపై జరుగుతున్న దాడులను సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సీనియర్ న్యాయవాదులు చంద్రమౌళి జాకీర్ మహిళా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయాన్ని పరిరక్షిస్తున్న న్యాయవాదులకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజలకు ఏ విధమైనటువంటి రక్షణ ఉంటుందో నని ఆవేదన వ్యక్తం చేశారు.

## మహిళలలో రక్తహీనత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**చిలప్ చేడ్,19సెప్టెంబర్ జనంసాక్షి :** మహిళలలో రక్తహీనత రాకుండా తగు చర్యలు తీసుకో వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషి మాత అన్నారు. పోషణ మాసం సందర్భంగా ఈనెల సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు మహిళలకు పోషణ పై అవగాహన నిర్వహించబడుతుంది. పోషణ మాసం సందర్భంగా, ఎర్రమట్టి తండాలో, స్థానికంగా దొరికే ఆకుకూరల గురించి స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. స్థానికంగా దొరికే కూరగాయలు పండ్లు, తీసుకోవాలని అందులో ఉన్న పోషక విలువల గురించి చెప్పటం జరిగింది. ముఖ్యంగా మహిళలలో రక్తహీనత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ఆహర పదార్థాలు తీసుకోవాలో వివరించడం జరిగిం ది. ఇంట్లో ఉన్న ఆడవాళ్ళకే కాకుండా మగవారికి కూడా పోషకాహారం పై అవగాహన ఉండాలని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు, గర్భిణీలు, ఇతర తల్లులు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఐసీడీఎస్ సూపర్వైజర్ సంతోషిమాత అంగన్వాడి టీచర్, ప్రైమరీ స్కూల్ టీచర్, ఆశ వర్కర్,పాల్గొన్నారు.

## అసత్య ప్రచారంపై నిగ్గు తేల్చిండి

**- ఎస్పికి వి ఎచ్ పి రాష్ట్ర ప్రచారక్ వినతి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19(జనం సాక్షి):** తనపై వచ్చిన అసత్య ప్రచారంపై విచారణ జరిపి అసలైన దోషులను పట్టుకోవాలని శుక్రవారం వివెచ్‌పి రాష్ట్ర ప్రచారక్ పి.బాలస్వామి నారాయణ పేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతంను కలిసి వినతి పత్రం సమర్పించారు. సోషల్ మీడియాలో మహ బూబ్ నగర్ ఎంపీపై నేను ట్రోలింగ్ చేసినట్టు ఆరోపణ లు రావడంతో వెంటనే హైద రాబాద్ నుంచి వచ్చి నారా యణపేట జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. దోషులను వెంబడే గుర్తించి శిక్షించాలని విజ్ఞప్తి చేశాననీ తెలిపారు.



## మిర్జాపూర్ (బి) పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ మృతి



**న్యాల్ కల్, సెప్టెంబర్ 19, (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీ కార్యదర్శి మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మిర్జాపూర్ (బి) గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పలువురు సహచర గ్రామ పంచాయతీ కార్యదర్శులు తెలిపిన వివరాల ప్రకారం.. 317 జీఓ ఆధారంగా నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ కు చెందిన రాంప్రసాద్.. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మిర్జాపూర్ (బి) గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. జహీరాబాద్ పట్టణంలోని ఓ కాలనీలో నివాసం ఉంటూ.. విధులు నిర్వహించేవాడు. కార్యదర్శి రాంప్రసాద్ గత కొంతకాలంగా హృదయ సంబంధిత వ్యాధులతో పాటు, పని ఒత్తిడి, ఆర్థికపరమైన సమస్యలతో సతమతమయ్యేవాడు. గురువారం జహీరాబాద్ పట్టణంలో అద్దె భవనంలో నివాసం ఉంటూ.. ఇంట్లోనే స్పృహ తప్పి పడిపోయాడు. ఈ మేరకు సహచర పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే జహీరాబాద్ నుండి హైదరాబాద్ కు తీసుకెళుతుండగా మార్గ మధ్యలోనే (పటాన్ చెరు వద్ద) మృతి చెందాడు. పని ఒత్తిడి కారణంగానే కార్యదర్శి మృతి చెందాడని, కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కార్యదర్శిలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## మహిళల ఆరోగ్యానికే శ్వస్త నారీ స్వశక్త్ అభియాన్ : ఎంపీడీఓ సుదర్శన్

**నారాయణపేట,సెప్టెంబర్19 (జనం సాక్షి):** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి లో స్వస్థ నారి స్వశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెగా హెల్త్ క్యాంపు క్యాంపును ప్రారంభించారు. నారాయణపేట ఎంపీడీవో సుదర్శన్, మెడికల్ ఆఫీసర్ ప్రతిభా భారతి మాట్లాడుతూ మహిళలు వారి ఆరోగ్యంగా పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మెగా హెల్త్ క్యాంపు ఈరోజు నుంచి వచ్చే అక్టోబర్ 1 వరకు కొనసాగుతుండని తెలిపారు.మహిళలకు ఎలాంటి సమస్యలున్న ఇక్కడ అన్ని రకాల నిపుణులైన డాక్టర్లు పరీక్షించి వైద్యం అందిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఈఅవకాశాన్ని మహిళలు ఉపయోగించుకొని తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే ఈ క్యాంపులో కావలసిన వారికి అన్ని రకాలైన వ్యాధులకు స్పెషలిస్టులు వైద్యం అందించి పూర్తి స్థాయి మందులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కెంచే శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ జయలక్ష్మి, డాక్టర్లు డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్, సైకియాట్రి డాక్టర్ అజ్రా ఫాతిమా, డాక్టర్ నవ్య దీప్తి, సూపర్వైజర్ సరస్వతి, ఫార్మసిస్ట్ వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్ , ఏఎన్ఎం అనురాధ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు, ప్రభంజన్ రావు, బిజెపి పార్టీ నాయకులు, కొంగరి రాములు సక ప్రవీణ్ రామ కృష్ణ, సాయి కిరణ్ చెన్నప్ప యాదవ్, ఆశ వర్కర్లు, కోటకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి చానిక్యరెడ్డి,బిల్ కలెక్టర్ నరసింహ పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



**జడ్చర్ల, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోరేపల్లి రవీందర్ కుటుంబ సభ్యులను మాజీమంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పరామర్శిం చారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోరేపల్లి రవీందర్ మాతృమూర్తి, జడ్చర్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మి అత్తమ్మ దోరేపల్లి మణెమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలిసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి రవీందర్ నివాసానికి వెళ్లి మణెమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవీందర్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే శుక్రవారం జరిగిన మణెమ్మ అంతిమయాత్రలో లక్ష్మారెడ్డి పాల్గొని నివాళులు అర్పించి, భూ స్థాపిత కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, కౌన్సిలర్ చైతన్య గౌడ్, నాయకులు శంకర్ నాయక్, కరాటే శ్రీను, ఇంతియాజ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19(జనం సాక్షి) :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో హిందీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భారతీయ సంస్కృతి యొక్క గొప్పతనం, ఇంటర్ విద్యార్థులకు,నూతన విద్యా విధానంలో భారతీయ భాషల స్థానం, డిగ్రీ విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంలో దేశం స్థానం అనే అంశాలపై వ్యాస రచనతో పాటు,8,9,10 తరగతుల విద్యార్థులకు భావాత్మక హిందీ పాటలు, హిందీ భాష లో 30 పదాలు డిక్టేషన్ పోటీ లు నిర్వహించారు. హిందీ ప్రచార సమి తి ప్రధాన కార్యదర్శి అమర్నా థ్ కాంబ్లే, సహా కార్యదర్శి సుఖ్ దేవ్ వివిధ పాఠశాల ల,కళాశాల ఉపాధ్యాయులు దీపక్ చిల్లాల్,మోనప్ప,హెచ్.నర్సింహా,రామకృష్ణ ఎడ్కే,అంబాదాస్,శశికళ,విజయలక్ష్మి పాల్గొన్నారు.





## క్రీడలతో శారీరక దృఢత్వం

- జనంపల్లి శశికళా రెడ్డి



**రాజాపూర్, సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** క్రీడలతో శారీరక దృఢత్వం పెంపుదల అవుతుందని జనంపల్లి శశికళా రెడ్డి అన్నారు. రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ మండల్ లెవెల్ అండర్ 14-17 ఇయర్స్ , భాయ్స్ గర్ల్స్ ఆటల పోటీలు, సెలక్షన్స్ నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, కోకో ఆటలు మండల పరిధిలోని తిర్మలాపూర్, రాజాపూర్, రంగారెడ్డిగూడ, కెజీవీబి పాఠశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా జనంపల్లి శశికళా రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థుల కు శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత ఏర్పడుతుందని అన్నారు. ఎంఈఓ సుధాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, తహశీల్దార్ రాధాకృష్ణ, ఎంపీడీఓ విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి యాదయ్య, బచ్చిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గణేష్, ఉపాధ్యాయులు రఘునందన్ రెడ్డి, పీఈటీ లు తదితరులు పాల్గొన్నారు.

## 22నాటి కేజీబీవీ ఉద్యోగుల ధర్నా విజయవంతం చేయండి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19(జనం సాక్షి) :** హైద్రాబాద్‌లో ఈ నెల 22న కేజిబివి ఉద్యోగులను పర్మినెంట్ యాలని చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టియు టిఐసి నాయకులు కోరారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న కేజీబీవీ దగ్గర చలో ఎస్ పి డి కరపత్రాలు ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీలలో పనిచేస్తున్న వర్కర్లను, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మొత్తాన్ని పర్మనెంట్ చేయాలని, వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాటియిటి చట్టాలు అమలు చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లందరూ కదిలి రావాలని తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ ఉపాధ్యక్షులు బి నరసింహ జిల్లా సహాయ కార్యదర్శి ఏ నరసింహ, కేజీబీవీ యూని యన్ జిల్లా నాయకులు వెంకటమ్మ, అంకమ్మ, రుక్క మ్మ, బాలమణి, సరిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి ఎదగాలి

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ సెప్టెంబర్ 19 జనం సాక్షి**

తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి విద్యార్థులు ఎదగాలని, యువత భవితవ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని విజయం సాధించాలని, సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే అనుకున్న ఉద్యోగాలను సాధింగలరని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం పెద్దమందడి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు సహకారంతో పాఠ్య పుస్తకాలలో ఉన్న విజ్ఞాన భాండాగారాన్ని పిల్లల్ని ఆకర్షించే విధంగాతరగతి గదులకు కార్టూన్లు, సైంటిస్టుల చిత్రాలతో పెయింటింగ్ వేయించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చేతుల మీదుగా పెయింటింగ్ వర్క్‌ను పాఠశాల తరగతి గదులను జిల్లా ఎస్పీ ప్రారంభించి, విద్యార్థిని విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. ఎస్పీ విద్యార్థిని విద్యార్థులు స్వాగతం తెలిపారు. విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందఅన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సత్ప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపినారు. అనంతరం ఈ కార్యక్రమానికి సహకరించిన యువతను పాఠశాల ప్రధానోపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. పెద్దమందడి విద్యాశాఖ అధికారి,మంజులత, పెద్దమందడి ఎస్సై, శివకుమార్,ఏసీటీ ఓ ప్రసన్న రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బండి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**మిలాద్ ఉన్ నబి అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన జిల్లా ఎస్పీ**



మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా బిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి పండుగ శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతిక అని అందరూ ఐక్యత స్నేహభావంతో మెలగాలని సూచించారు.

## కెటిఆర్‌పై కాంగ్రెస్ నేతలఫిర్యాదు



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్19 జనంసాక్షి**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, ఆదేశానుసారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఅరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై శుక్రవారం వనపర్తి ఎస్పి రావుల గిరిధర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 570 మంది గ్రూప్ - 1 అభ్యర్థులు సంబంధిత అధికారులకు రూ.3 నుంచి 5 కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని, నిరాదార ఆరోపణలు చేసి ర్యాంకులు సాధించిన అభ్యర్థుల జీవితాల్లో, కుటుంబాల్లో చిచ్చుపెట్టిన కేటీఆర్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, శరవంద, ఎల్ఐసి కృష్ణ, యాదగిరి, ఎస్ ఎల్ ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

**శ్రీరంగాపూర్ సెప్టెంబరు 19 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని ఆరోగ్య మహిళా శక్తివంతమైన కార్యక్రమం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజున జిల్లా దంత వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ శ్రీరంగాపూర్ మండలంలో ప్రజలకు పంటి సమస్యలతో బాధపడుతున్న అటువంటి 35 మందికి పరీక్షించి తగిన మందులు ఇవ్వడం జరిగినది. పిహెచ్‌సి డాక్టర్ రాములు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తేదీ 22.9. 2025 రోజున గైనకాలజిస్ట్ మరియు 24.9 2025 చర్మవ్యాధుల నిపుణులు 26.9. 2025 మానసిక వైద్య నిపుణులు క్యాంపు నిర్వహించబడును ప్రజలు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రాములు మండల ప్రజలకు తెలియజేశారు.

## అక్రమ రోడ్డు తవ్వకాలపై చర్యలు తీసుకోండి

**పాడైన రోడ్లకు మరమ్మతులు చేపట్టండి - ఆర్‌అండ్ బీ శాఖ జిల్లా అధికారికి సీపీఐ లేఖ**




**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 19 :** ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా రోడ్ల తవ్వకాలు చేపపట్టిన వారిపై చర్యలు చేప ట్టాలని కోరుతూ రహదారుల, భవనముల శాఖ జిల్లా అధికారికి శుక్రవారం సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి సరఫరా పైపులైన్ల పేరుతో చేర్యాల అంగడి బజార్ చౌరస్తా నుండి పెద్దమ్మ గడ్డ వరకు అధిక సంఖ్యలో రోడ్ల తవ్వకాలు జరపడంతో బీటీ పూర్తిగా ధ్వంసమై అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ ప్రాంతం మీదుగా ధూల్మిట్ట, నంగునూర్, హుస్నాబాద్ ప్రాం తాలకు నిత్యం వందలాది మంది ప్రయాణం చే స్తుంటారని ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతూ కొంతమందికి రోడ్డు ప్రమాదం జరిగి గాయల పాలైన సంఘటనలు ఉన్నాయని అన్నారు. వెంట నే అక్రమంగా రోడ్డు తవ్వకాలు చేపట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకొని తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు.

# ఎస్పి కార్యాలయంలో డిఐజి తనిఖీ




**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17(జనం సాక్షి) :** వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయనీ జోగులాంబ జోన్ డిఐజి చౌహాన్ తనిఖీ చేశారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్స్ లేకుండా చూడాలనీ,నేరాల నియం త్రణపై దృష్టి సారించాలని, పోలీసులు నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలనీ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కోస్గి సర్కిల్ ఆఫీస్‌ను తనిఖీ నిర్వహించారు. కోస్గి పోలీస్ స్టేషన్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరి ంచి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనం తరం సర్కిల్ ఆఫీస్ రికార్డులను పరిశీలిం చారు. మద్దూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డిఐజికి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి తగిన సలహాలు సూ చనలు చేశారు. పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్క లు నాటారు. పోలీస్ అధికారులు సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకుని వారి సమస్యలు ఉంటే నేరుగా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ పోలీస్ ఉద్యో గం ఎంతో బాధ్యతా యుత మైందని కష్టపడి బాగా పని చేయాలని తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు. పోలీసులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ఎప్పటికపుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లా డుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. విధి నిర్వహణ ఎలాంటి సమస్యలు ఉన్న పై అధికారులకు తెలపాలని అన్నారు. అనంతరం నారాయణపేట జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయాన్ని వివిధ విభాగాలు అయినా ఎస్‌బి, ది సిఆర్‌బి రికార్డులను, హెడ్ క్వాటర్స్‌కు సంబం ధించిన రికార్డ్స్, అడ్మిన్ స్టోర్ రికార్డ్స్, ఆయుధల రికార్డులను, ఎంటి సెక్షన్ రికార్డులను, హోమ్ గార్డ్ రిజిస్టర్లను, డాగ్ స్కాడ్ రికార్డులను రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం నారాయణపేట సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయ రికార్డులను జిల్లా ఎస్పీతో కలిసి తనిఖీ నిర్వహించారు. జిల్లా లో ప్రజా భద్రత నేరాల నియంత్రణ సిబ్బంది పని తీరు ఆధునిక సదుపాయాల వినియోగం వంటి అంశాలపై సమక్ష చేపట్టారు. రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని, కార్యాల యాలలో రికార్డుల ను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసుకోవా లని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా డిఐ జిఎస్పి కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశమై క్రిమినల్ కేసులో దర్యాప్తు వేగం, పెండింగ్ కేసుల పరి ష్కారం, మహిళలపై జరిగే నేరాలు, డ్రగ్స్ గంజాయి నియంత్రణ, సైబర్ క్రైమ్ లపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీల్లో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీ నల్లపు లింగయ్య,సిఐలు శివశంకర్, సైదులు, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, ఎస్సై లు బాలరాజు, విజయ్ కుమార్, రాముడు, నరేష్, పురుషోత్తం, సునీత, తది తరులు పాల్గొన్నారు.

# పల్లెగడ్డ ప్రజలకు అండగా ఉంటా

**ఎంపి.అరుణ భరోసా**

**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 19(జనం సాక్షి):** మరికల్ మండలం పల్లెగడ్డ ప్రజలు ఎవరూ భయపడవద్దు అని పాలమూరు ఎంపి డి కే.అరుణ భరోసా ఇచ్చారు. పల్లెగడ్డ ప్రజలు 4 వందల ఏళ్ల నుంచి ఇళ్లు కట్టుకుని జీవిస్తుండగా దేవాదాయ శాఖ ఆస్థలం దేవాలయానిదని ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చి కొందరిపై కేసులు నమోదు చేశారు. శుక్రవారం ఎంపి అరుణ పల్లెగడ్డను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏంపికి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లెగడ్డ ప్రజలకు భరోసా ఇచ్చారు. చిన్న రాజమూరు టెంపుల్ పేరుతో వేధిస్తే ఊరుకోమనీ హెచ్చరించారు. గ్రామకంఠం కింద 20 ఎకరాల భూమి ఉన్న మాట నిజమేనని అలాంటిది 400 ఏళ్లుగా ఇక్కడ స్థానికులు ఇల్లు కట్టుకుని ఉంటే ఇన్నిరో జులు దేవాదాయ శాఖ నిద్ర పోయిందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో దేవాదాయ శాఖ పునరా లోచించాలనీ సూచించారు. కోర్టు కేసుల పేరుతో వేధిస్తా మంటే సహించేది లేదన్నారు. ఒకటీ కాదు, రెండు కాదు సుమారు 400 ఏళ్ల నుంచి ఇక్కడే ఉన్న ప్రజలను వెళ్లిపోవడం సమంజసం కాదని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,పార్లమెంట్ ఇంఛార్జి నర్సన్ గౌడ్,జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,తిరుపతి రెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు సహాయం

**కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు**

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి కర్రీస్‌ను కళాశాలలో ప్రిన్సిపల్ వారి సిబ్బంది సొంత ఖర్చులతో 6 సెప్టెంబర్ రోజు నుండి విద్యార్థులకు ప్రిన్సిపల్ మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం సహకారంతో మధ్యాహ్నం ప్రతిరోజు విద్యార్థులకు కర్రీస్ వండి వడ్డించడం జరుగుతుంది.

కళాశా లలో విద్యార్థులకు కర్రీస్‌ను అందజేస్తున్న విష యాన్ని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు దృష్టికి తీసుకువెళ్లగా అతను స్వచ్ఛందంగా ఈ అకాడమిక్ ఇయర్ వరకు విద్యార్థులకు సరిపో యినంత బియ్యాన్ని నేను అందజేస్తానని కళాశాల ప్రిన్సిపల్ ఈజ్



మోజేస్‌కి హామీ ఇచ్చారు.

అదేవిధంగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు విద్యార్థులు 50 ప్లేట్లను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. కళాశాల యాజమాన్యం బియ్యాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చిన శ్రీహరి గారికి కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు బృందము ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా కాలేజీ మైనర్ రిపేర్ల కోసము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 10 లక్షల 60 వేల రూపా యలు ప్రభుత్వము విడుదల చేసింది. కళాశాల ప్రిన్సిపాల్ ఈజే మోజెస్ లెక్చరర్ వెంకటకృష్ణ కురుమూర్తి కాలేజీ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్ల ముందస్తు అరెస్ట్

**చిలప్ చేడ్,19సెప్టెంబర్ జనంసాక్షి :** అంగన్వాడి టీచర్ల ముందస్తు అరెస్టు చిలప్ చేడ్ మండలంలో అంగన్వాడి టీచర్ల సమస్యల పరిష్కారం కోసం ధర్నాకు పిలుపునివ్వడంతో మండలంలోని అంగన్వాడీ టీచర్లను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఎంతగానో పిల్లలకు సేవలు చేసిన ప్రభుత్వం మమ్ములను గుర్తించకపోవడం మా పనికి సరిపడా జీతభత్యాలను చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శశికళ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

- ప్రముఖులకు ఆహ్వానం అందజేసిన నాయకులు



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 19 :** జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27, 28 తేదీలలో చేర్యాల మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో నిర్వహించే వాలీబాల్ టోర్నీకి హాజరు కావాలని శుక్రవారం హైదరాబాదులోని జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు,దూల్మిట్ట మండల యువజన అధ్యక్షులు దారావత్ సుమన్,చేర్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల మల్లేశం, తాడేం రమేష్, ఎండి.నాజర్, గదరాజు సురేందర్ ఉన్నారు. ఈ కార్యక్రమానికి జనగామ, సిద్దిపేట జిల్లా యువకులు వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# 22 నుండి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

**మల్దకల్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానంలో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహి స్తున్న ట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇల్లూరి నాగరాజు,పట్టణ అధ్యక్షు లు బాదాం శ్రీనివాసులు, సంఘ స్థాపకులు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు



మనసాని నాగరాజు,ఆవోప అధ్యక్షులు నరహరి వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి గనేకల్ రామకృష్ణఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి రోజుకు ఒక అలంకరణలో పూజలు, కుం కు మార్చనలు నిర్వహిస్తారని తెలిపారు.



## జోగులాంబ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు మంత్రి కొండా సురేఖకి ఆహ్వానం

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)బీ**
హైదరాబాద్ సెక్రెటరెట్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్, అలంపూర్ జోగులాంబ అమ్మవారి దేవాలయ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, కమిటి సభ్యులు దేవాలయ కార్యనిర్వహక అధికారి శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రి కి ఆహ్వాన పత్రిక అందజేసి హాజరుకావాలని పలికారు. జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తిరుమల్, దేవాలయ కమిటీ సభ్యులు , పులిందర్, జయరాముడు,సరస్వతి, చంద్రశేఖర్ రెడ్డి, నాగ శిరోమణి,విశ్వనాథ్ రెడ్డి,గోపాల్,అడ్డాకుల రాము, రామాపురం జగన్ గౌడ్, జగన్ మోహన్ నాయుడు తదితరులు ఉన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు



**మక్తల్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** ఎస్ఏ ఇంగ్లీష్‌గా పదోన్నతి పొందిన పి. బాలరాజుకి మక్తల్ ఎంపీపీఎస్ ఎస్సీ పాఠశాలలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా ప్రేమించి, వారి మాటలను పాటించాలని సూచించారు. ఉపాధ్యాయులను అను సరించి వారు చెప్పే పాఠాలను శ్రద్ధగా నేర్చుకోవాలని కోరారు. గ్రామ పెద్దలు టి. నర్సింలు, ఎం. కిష్టప్ప, పి. నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవ లను ప్రశంసించారు. బాలరాజు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు వివేకానంద మాట్లాడుతూ బాలరాజు ఆత్మీయత, మృదు స్వభావం, క్రమశిక్షణ, అంకితభావం, వినయ విధేయతలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కన్యాకుమారి బాలరాజు సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా తమకు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. సభలో పాఠశాల చైర్మన్ పద్మ, ఉపాధ్యాయులు వనజ, రజని, అక్షయ, స్నేహితులు నగేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి


**మక్తల్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**
అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రోజు హైదరాబాదులోని ప్రజా దర్బార్ ప్రజావాణిలో విన్నవించేందుకు బయలుదేరుతున్న అంగన్వాడీ యూనియన్ నాయకులను ఇంటి దగ్గరనే అరెస్టు చేసి ప్రభుత్వం నిర్బంధము ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సి ఆర్ గోవింద్ రాజ్ విమర్శించారు. మక్తల్ పట్టణ కేంద్రంలో ఎన్ భాగ్య లక్ష్మి, నరసింగమ్మ, హెల్పర్లను మక్తల్ ప్రాజెక్టులోని అంగన్వాడి టీచర్లను హెల్పర్లను, మక్తల్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి టీచర్లను ఇంటి దగ్గరనే అరెస్టు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నిరంకుశ పాలన తలపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేందుకు ముందుకు రావాలని కానీ సమస్యలను పరిష్కరించకుండా అంగన్వాడి టీచర్లను అక్రమంగా అరెస్టులు చేయడం గృహనిర్బంధాలకు గురి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రజా పాలన అంటున్న రేవంత్ రెడ్డి పరిపాలనకు తగదన్నారు.



# ఎస్.సి.బాలుర వసతి గృహం పరిశీలన

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 16(జనం సాక్షి):**
ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహం ను అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాలు కురిసినప్పుడు బయట పొలాలు, రోడ్డుపై నుండి వరద నీరు వసతి గృహంలోని కిచెన్,వాష్ రూమ్ చుట్టుపక్కల వచ్చిన చేరి బురదతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించివారు. వసతి గృహంలో బయట నుండి వచ్చే వరద నీరు పోయేందుకు డ్రైనేజీ పైప్‌లైన్ రోడ్డు వెంబడి ఉన్న కచ్చా డ్రైన్ కు కలపాలని ఇందుకు అంచనాలు వేయాలని పంచాయతీ రాజ్ ఈఈని ఆదేశించారు. అదేవిధంగా వసతి గృహం బయట పొలం లో ఉన్న బావి నుండి నీరు వస్తున్నందున బావి యజమానితో మాట్లాడి పూడ్చి వేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. వసతి గృహం ఆవరణలో వర్షం నీరు నిలవకుండా కాంక్రీట్, వసతి గృహ గదుల్లో ఫ్లోరింగ్, కిటికీలు, తలుపులు,కలరింగ్,ఇతర రిపేర్లకు అంచానాలు రూపొందించి నిధుల మంజూరుకు సమర్పించాలని పంచాయతీ రాజ్ ఈఈని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో అక్షయపాత్ర ద్వారా వచ్చిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. డైనింగ్ హాల్ షెడ్ కు వెంటనే ఎస్టిమేట్స్ రూపొందించాలని పంచాయతీ రాజ్ ఈఈని ఆదేశించారు. అనంతరం తెలంగాణ బాలికల గురు కుల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వంటగదిలోకి వెళ్లి విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనం పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు పంచాయతీరాజ్ ఈ.ఈ శ్రీనివాసరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సునీత, తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి ఎం.పి.డి.ఓ అనిల్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి




**మక్తల్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**
పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజాం కు వ్యతిరేకంగా పోరాటం చేసి అమరులైన తెలంగాణ పోరాట యోధులను స్మరించుకుంటూ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేసిన తెలంగాణ అమరవీరులు మనందరికీ స్ఫూర్తిదాయకమని అట్లాంటి గొప్ప త్యాగాలు కలిగిన మనుషులను గుర్తు చేసుకుంటూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదాన శిబిరానికి దాదాపు 35 మంది దాకా యువకులు హాజరై రక్తదానం చేయడం అభినందనీయమని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పుడమి ఫౌండేషన్ పర్యావరణాన్ని కాపాడడం తో పాటు మానవత్వాన్ని నిలబెట్టడం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. దేశంలోని యువత పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ముందుకు రావాలని ఆ క్రమంలో పుడమి ఫౌండేషన్ మీ అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు.

## ఘనంగా పదోన్నతి సన్మాన కార్యక్రమం



**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**
రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల పదోన్నతి పై స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ గా జెడ్పిహెచ్ఎస్ అజ్జకొల్లు వెళ్లిన ఈశ్వర్ గౌడ్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం జెడ్పిహెచ్ఎస్ రంగాపూర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పిఎస్ రంగాపూర్ బీసీ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్ జయ రాములు పాల్గొని ఈశ్వర్ గౌడ్ సేవ లను కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులకు నీ సేవలు అవసరము కనుక తిరిగి మళ్లీ ఈ మండలానికి రావాలని ఎం ఈఓ జయ ంరాములు కోరారు. మూడు పాఠ శాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యా ర్థిని, విద్యార్థులు అంగన్వాడి టీచర్స్, పాఠశాల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

### ఆది కర్మ యోగి అభియాన్ బ్లాక్ స్థాయి

# 2 రోజుల శిక్షణ తరగతులు ప్రారంభం




**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 19(జనం సాక్షి):**
ఆది కర్మ యోగి అభియాన్ బ్లాక్ స్థాయి 2 రోజుల శిక్షణ తరగతులు మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 10 మండలాలలో ప్రారంబించినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, మహబూబ్ నగర్ కె. జనార్దన్ తెలిపారు. బ్లాక్ స్థాయి మాస్టర్ ట్రైనర్‌లు పాల్గొని గ్రామస్థాయి మాస్టర్ ట్రైనర్‌లకు ఆది కర్మ యోగి అభియాన్ యొక్క అమలుపై వివరించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో అడ్డకల్, బాలానగర్ హన్వాడ జడ్చర్ల కోయిలకొండ మహబూబ్ నగర్ గ్రామీణ, మిడ్జిల్, మహమ్మదాబాదు నవాబ్ పేట్, రాజా పూర్ మండలములో సంబంధిత నోడల్ అధికారి/ మండల పరిషత్ అభివృద్ధి అధికారులచే ప్రారంభిం చినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి దర్తీ ఆభా జన గ్రామీణ ఉత్కర్ష్ పథకం కింద పైన పేర్కొన్న (10) మండలములలో (25) గిరిజన గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. శుక్రవారం మొదటి రోజున బాలానగర్, రాజాపూర్ లో జరిగిన శిక్షణా తరగతుల శిబిరాన్ని సందర్శించి బ్లాక్ స్థాయి, గ్రామ స్థాయి మాస్టర్ ట్రైనర్‌లకు మండలములో ఎంపిక చేయబడిన గిరిజన గ్రామాల యొక్క ప్రణాళికలను తయారు చేయుటకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో పి. అనిల్ కుమార్ రెడ్డి, బాలానగర్ విజయ లక్ష్మి,రాజాపూర్ జె. రాజేందర్, డి.. గోపాల్ బ్లాక్, మాస్టర్ ట్రైనర్‌లు పాల్గొన్నారు.



# చేర్యాల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన ఏసీపీ



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 19 :** వార్షిక తనిఖీల్లో భాగంగా చేర్యాల సర్కిల్ కార్యాల యాన్ని హుస్నాబాద్ ఏసీపీ సదానందం శుక్రవారం చేర్యాల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో ఉండే రికార్డ్స్, పార్ట్ 2 మ్యాప్, మూడు సంవత్సరాల నేరాలు జరిగిన పట్టికను పరిశీలించారు. చేర్యాల సిఐ ఇన్వెస్టిగేషన్ చేసిన, చేయవలసి ఉన్న సిడి ఫైల్స్‌ను పరిశీలించి పారదర్శకంగా ఇన్వె స్టిగేషన్ గురించి తగు సూచనలు సలహాలు చేశారు. నేను సైతం కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా చేర్యాల సర్కిల్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలను యువకు లను అప్రమత్తం చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై సర్కిల్ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, సర్కిల్ ఎస్ఐలు షేక్ మహబూబ్, నవీన్, కొమురవెల్లి ఏఎస్ఐ సత్యనారాయణ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సమీకృత వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చు

**-జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 19 జనం సాక్షి**

జిల్లాలోని రైతులు సమీకృత వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తే మంచి దిగుబడులను సాధించవచ్చు అని జోగులాంబ గద్వాల జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.ఎ.అక్బర్ అన్నారు. శుక్రవారం వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామంలో వర్షధార ప్రాంత అభివృద్ధి ప్రోగ్రాంపై అవగాహన కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.ఎ.అక్బర్ హాజరై ఆయన మాట్లాడుతూ కూరగాయ రైతులను ప్రోత్సహించడానికి కురగాయలతో కలుపుకుంటు పాడి పరిశ్రమ, పశువులు,మత్స్య వంటి అన్నింటిని సమీకృత వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తే మంచి దిగుబడులను సాదించవచ్చని సూచించారు. డివిజనల్ ఉద్యాన శాఖ అధికారి పి.ఇమ్రానా,ఏఈవో రామానాయుడు, హెచ్ఈవో శివకుమార్, యశ్వంత్ రైతులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన కె,హిమబిందు



**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 19( జనం సాక్షి ).**

శ్రీరంగాపూర్ ఎస్సైగా కె. హిమబిందు, పదవి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం శ్రీరంగాపూర్ నూతన ఎస్సై, హిమబిందు జిల్లా పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హిమ బిందు వనపర్తి జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ 2వ ఎస్సైగా విధు లు నిర్వహిస్తూ శ్రీరంగాపూర్‌కు బదిలీపై వచ్చారు. శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీపై వెళ్లారు శాంతి భద్రతల పరిరక్షణకు శ్రీరంగాపూర్ మండల ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆమె ప్రజలను కోరారు.

# పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి

ప్రారంభించే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకోవా లన్నారు.

పత్తి తేమశాతం 8 వరకు ఉండాల ని, పత్తి కొనుగోలుకు కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకోని రైతులు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా వ్యవసాయ విస్తీర్ణాధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ యాప్ ద్వారానే రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, వ్యవసాయ శాఖ ఏడి సంగీత లక్ష్మి, సీసీఐ అసిస్టెంట్ మేనేజర్ దిలీప్, లీగల్ మెట్రాలజీ, పోలీస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో సెప్టెంబర్ పోషణ మాసోత్సవాలు




**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 19 :** స్థానిక చేర్యాల మండల కేంద్రంలోని చేర్యాల 11వ అంగన్వాడి కేంద్రంలో చేర్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో జరిగే పోషణ మాస ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు,తల్లులు, పిల్లలకు సమగ్ర అభివృద్ధి, తగినంత పోషక ఆహారాన్ని నిర్ధారించడం దీని లక్ష్యం అని చెప్పారు. అంగన్వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి మాట్లాడుతూ పోషణ అభియాన్ పోషణ మాస ఉత్సవాలు ఈనెల 17 నుండి మొదలై అక్టోబర్ 16 వరకు ఉంటాయని పోషణ అనేది ముఖ్యంగా పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడం పిల్లలు, స్త్రీలలో కుంగుబాటు, పోషకాహార లోపం, రక్తహీనతను తగ్గించడమే దీని లక్ష్యమని చెప్పారు. అనంతరం తల్లులు, పిల్లలతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణులు, పిల్లల తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో టాయిలెట్లు కట్టించలేని మీకు ప్రోటోకాల్ గుర్తొచ్చిందా..?

**- విద్యార్థులను బయటికి పంపే హక్కు కాంగ్రెస్ నాయకులకు ఎవరిచ్చారు?**

**- తక్షణమే క్షమాపణ చెప్పాలి : బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 19(జనం సాక్షి):** ప్రభుత్వ వసతి గృహాల్లో కనీసం విద్యార్థులకు టాయిలెట్లు కట్టించలేని కాంగ్రెస్ నాయకులకు ప్రోటోకాల్ గుర్తొచ్చిందా అంటూ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేట పట్టణ కేంద్రంలోని ఎర్రగుట్ట సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కాంగ్రెస్ నాయకులు చేసిన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక ప్రభుత్వ అధికారితో ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పించిన కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన తప్పుడు హామీలపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇట్లాంటి దౌర్జన్యాల ను ప్రజలు సహించరని, హెచ్చరించారు. తక్షణమే కాంగ్రెస్ నాయకులు క్షమాప ణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి టిఎల్ఎం మేళకు ఎన్నికైన నాగరాజు



**మల్దకల్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శుక్రవారంబాల భవన్ నిర్వహించిన జిల్లా స్థాయి ఎఫ్ఎల్ఎన్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాలో రాష్ట్ర స్థాయికి మల్దకల్ మండలం పెద్దొడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజు రూపొందించిన నది – జీవన విధానం– గోదావరి నది టిఎల్ఎం ఎంపికైంది.జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని చేతుల మీదుగా మెమంటో సర్టిఫికెట్ అందుకున్నారు. పాఠశాల హెడ్మాస్టర్,మేళా కో ఆర్డినేటర్ ఎస్తార్ రాణి,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అమీర్ పాషా,మహేష్,జడ్జిస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి మృతికి మాధవరావు సంతాపం

**రేవల్లి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**

విద్యుదాఘాతంతో మరణించిన రేవల్లి మండల నమస్తే తెలంగాణ విలేకరి గణేష్ తండ్రి తప్ప సత్యం (58) కుటుంబ సభ్యులను శుక్రవారం టీయుడబ్ల్యూ ఐజెయు వనపర్తి జిల్లా అధ్యక్షుడు మాధవరావు పరామర్శించారు. ఈ సందర్భంగా గణేష్ ను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. అనంతరం రేవల్లి మండల ఎస్ఐ రజితను కలిసి కేసు పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మాలిటీలు పూర్తి చేసి త్వరగా పోస్ట్ మార్టం చేయించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక విలేకరి హరీష్ మృతుని కుమారుడు గణేష్ (విలేకరి) కు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వార్త వనపర్తి జిల్లా స్టాఫర్ విజయ్, సీనియర్ పాత్రికేయులు జయచంద్ర, స్థానిక విలేకరులు హరీష్, నవీన్, శేఖర్, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.





## నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికి సన్మానం

**మల్దకల్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రొఫెషనల్ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నుకున్న జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మునిస్వామి,జిల్లా కోశాధికారి పి వెంకట్రాములు హైదరాబాద్ ఎక్స్పోలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాడే రవి,రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల ప్రెసిడెంట్ నరసింహ గౌడ్ ఫోటోగ్రాఫర్లందరూ పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల ముందస్తు అరెస్ట్

**చిలప్ చేడ్,19సెప్టెంబర్ జనంసాక్షి :** అంగన్వాడి టీచర్ల ముందస్తు అరెస్టు చిలప్ చేడ్ మండలంలో అంగన్వాడి టీచర్ల సమస్యల పరిష్కారం కోసం ధర్నాకు పిలుపునివ్వడంతో మండలంలోని అంగన్వాడీ టీచర్లను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రభుత్వం మా కష్టాలను గుర్తించి సరైన జీతభత్యాలను చెల్లించాలని విన్నవించుకునేందుకు ప్రయత్నించిన ఫలితం శూన్యంగా మారిందని ప్రభుత్వాలు మారిన మా బ్రతుకులు మారలేదని వారు అన్నారు. అంగన్వాడీ టీచర్లు శశికళ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం

**గుంపల్లి రాములు కుటుంబాన్ని అభినందించిన యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు**

**నేత్రదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన గుంపల్లి వంశీ**

**ఖిల్లా ఘనపురం సెప్టంబర్ , 19 (జనం సాక్షి ):** ఖిల్లా ఘనపురం భూత్ పూర్ మండల పరిధిలోని మొల్గారా గ్రామంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన గట్టుక డిపల్లి వాసి వంశీ నేత్రదానం యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేశామని ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని గట్టుకాడిపల్లి గ్రామానికి చెందిన గుంపల్లి రాములు కుమారుడు గుంపల్లి వంశీ. వయస్సు 24 సం.నిన్న కొత్త మొల్గర సమీపంలో ఆటో బోల్తాపడి జరిగిన రోడ్డు



ప్రమాదంలో మృతి చెందాడు. యువశక్తి ఫౌండేషన్ సభ్యులు కుటుంబ సభ్యులతో మాట్లాడి వంశీ మృత దేహాన్ని మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి నేత్రలను దానం చేశారు. వీటిని హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ హాస్పటల్ కి తరలించారు. తన కుమారుడు చనిపోయిన మరొకరి కళ్ళ రూపంలో చూస్తానని అనడం గ్రామస్థులు అభినందించారు. ఎవరైనా అనుకోని కారణాలవల్ల చనిపోతే ఆరు గంటల లోపు కళ్ళను దానం చేయాలని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. గ్రామంలో యువకులు నేత్రదానం పైన అవగా హన కలిగి ఉండాలని తెలిపారు. నేత్రదానం చే యాలనుకునే వారు 9908806285కి ఫోన్ చేసి తెలుపగలరని యువశక్తి ఫౌండేషన్వారు తెలి పారు. ఐ కర్నియా టెక్నీషియన్ శివ, యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు, మాజీ సర్పంచ్ దేవేందర్, ఆమ్రోజి రాములు, ఖాదర్, శంకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్సిడీ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి మురళీధర్**

**భూత్పూర్ సెప్టెంబర్ 19(జనంసాక్షి):-** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 2025-26లో భాగంగా రైతులకు యాంత్రీకరణలో సహాయం అందించబడు తుందని మండల వ్యవసాయ అధికారి మురళీధర్ రైతులకు సూచించారు.శుక్రవారం ఆయన మాట్లా డుతూ.. మహిళా రైతులు, చిన్న రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50% సబ్సిడీ అందించనున్నట్టు పేర్కొన్నారు.బ్యాటరీ లేదా వ్యక్తిగత ఆపరేటర్ స్ప్రేయర్ 111 జనరల్, 23 ఎస్సి ,14 ఎస్టి, పవర్ స్ప్రేయర్ జనరల్ 19, ఎస్సీ 4, ఎస్టి 2 ఆయా యంత్రాలు కావాల్సిన రైతులు తమ వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఈ క్రింద తెలిపిన దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్ సెప్టెంబర్ 24 తేదీ లోపు దరఖాస్తు



చేసుకోవాలి..రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారి పేర్కొన్నారు.

## దేశమంతా.. ఉపయోగమమే



**పాపన్నపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** హిందీ భాష నేర్చుకుంటే దేశంలో ఎక్కడైనా జీవించవచ్చని, వివిధ రాష్ట్రాలలో ఉపయోగకరమని పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు మహేశ్వర్ వెల్లడించారు. శుక్రవారం పాపన్నపేట హిందీ ఉపాధ్యాయులు నింగప్ప,రియాజ్ ఆధ్వర్యంలో హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఆటలు,పాటల పోటీల తోపాటు వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మల్లంపేట గ్రామానికి చెందిన సాయినాథ్ రావు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఉపాధ్యాయులు అంజాగౌడ్, ప్రవీణ్, నాగ రాజు, యాదయ్య,వేణుగోపాల్ రెడ్డి, మోహన్ రావు,కృష్ణ కాంత్, నర్సింలు, శ్రీహరి, రవికాంత్,పిడి రమేష్, సుభాష్, విశ్వనాథ్, జాకీర,పద్మ,లక్ష్మీ,రజిత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే

**- మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృధ్విరాజ్**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 19( జనం సాక్షి)**

ఇటీవల రాష్ట్రంలో కొలిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయి ఆవేదనతో సతమతమవుతున్నారని రైతులను ఆదుకునే బాధ్యత పూర్తిగా ప్రభు త్వంపై ఉందని మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్ట8ర్ పి. ప్రావీణ్య ను కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఈటీవీల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని అనేక మండలాలలోని ప్రజలు పంటలు నీట ముని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని రైతులు తమ పొలాలలో పత్తి, పెసర, సోయాబీన్ , కంది పంటతో పాటు వివిధ పంటలు నీట మునిగి తీవ్ర నష్టం ఏర్పడిందని పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.20 వెలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షులు సంగిశెట్టి ధనంజయ, గోవురాజు,చెంద్రశేఖర్,మల్లికార్జున్ శెట్టి, శివకుమార్, ప్రభు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయునికి ఘన సన్మానం

**కృష్ణ, సెప్టెంబర్ 19(జనం సాక్షి):** పదోన్నతీలో భాగంగా ఖాన్ దొడ్డి గ్రామ, ప్రాథమిక పాఠశాల నుంచి జెడ్పిహెచ్ఎస్ కృష్ణ పాఠశాలకు ఎస్ఏ ఇంగ్లీషు గా వెళ్ళిన ఉపాధ్యాయుడు రాఘవేంద్రను ఖాన్ దొడ్డి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు గ్రామంలోని యువకులు, పెద్దలు అఖిలపక్ష నాయకు లందరూ కలిసి పెద్ద ఎత్తున సన్మానించడం జరిగింది గ్రామానికి చేసిన సేవలు కొనియాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడు ఎప్పుడూ ప్రజల గుండెల్లోనే ఉంటాడని గుర్తుచేస్తూ అభినంద సభను నిర్వహించారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్,శివాజీ,డాక్యనాయక్ గ్రామస్తులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.





## 60 శాతం రాయితీతో స్ప్రింక్లర్ల పంపిణీ

**చారకొండ, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**

చారకొండ మండల కేంద్రంలోని సిరిసనగండ్ల లోని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో 60 శాతం సబ్సిడీతో స్పింక్లర్ పైపులు మంజురు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శిరసనగండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ కల్లు సురేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపిట వేస్తుందని వారున్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో 60 శాతం సబ్సిడీతో మంజూరైన స్పింక్లర్ పైపులను శుక్రవారం మండలంలోని శిరసనగండ్ల గ్రామంలో 19 మంది రైతులకు అందజేయడం జరిగింది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ వో మహేశ్వరి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కడారి వెంకటయ్య యాదవ్, సందీప్ రెడ్డి, కొండల్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, రమేష్ రెడ్డి, పగడాల వెంకటయ్య, రామస్వామి, యాదయ్య, రాములు, మోహన్ రెడ్డి, అంజన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆధ్వర్యంలో

# బిఆర్ఎస్‌లోకి చేరిన కాంగ్రెస్ నాయకులు



**కౌడిపల్లి సెప్టెంబర్ 19, (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామరక్ష రాష్ట్రం కేవలం కేసీఆర్ వల్లనే అభివృద్ధి చెందిందని స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలోకి స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, సమక్షంలో శుక్రవారం నాడు నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో దాదాపు నలభై మంది కార్యకర్తలు చేరడం జరిగింది. పార్టీ లోకి చేరిన ప్రతీ కార్యకర్తకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నందువలన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కార్యకర్తలు శంకరయ్య, లక్ష్మయ్య, వెంకటేశం, కిష్టయ్య, సాధక్ అలి, నర్సింలు, రవి,విట్టల్, దుర్గయ్య, లతో పాటు మరో 30 మంది కార్యకర్తలు చేరారు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రం కేవ లం కేసీఆర్, వల్లనే అభివృద్ధి చెందిందని బిఆర్ ఎస్ హయాములో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు సారా రామాగౌడ్, యూత్ అధ్యక్షులు సందీప్ కుమార్, ఎంపీటీసీ జ్యోతి రాజు, సర్పంచ్ లు సత్యం, శివరాజు, రంగయ్య, సాయ గౌడ్, దేవులపల్లి గ్రామ అధ్యక్షులు యండి యాదుల్, గ్రామ ఉపాధ్యక్షులు సంజీవులు, ప్రభాకర్, కార్యకర్తలు మహబూబ్, మహేష్, శ్రీనివాస్, దశరథ, లింగం, కిష్టయ్య, సామెల్, పోచ గౌడ్, లక్ష్మయ్య, నవీన్, మల్లేష్, అంజా గౌడ్, అజ్ అశోక్ గౌడ్, బాలేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**మెదక్, సెప్టెంబర్ 19 ( జనం సాక్షి ):**
కలెక్టరేట్ జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో బాల్య వివాహాల బారి నుండి విముక్తులైన పిల్లలు, వారి తల్లిదండ్రులకు బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా బాలల సంక్షేమ సమితి మహిళా శాఖ మరియు విజన్ సంస్థ సంయుక్తంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిసిపిఓ కరుణశీల మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల జరిగే వాటి వల్ల పిల్లల కలిగే నష్టాలు అవి శారీరకంగా మానసికంగా తర్వాత ఆర్థికంగా కెరియర్ పరంగా ఏ విధంగా నష్టం జరుగుతుందో సుదీర్ఘంగా వివరించారు. మరియు బాల్య వివాహాల వల్ల కుటుంబ భారాన్ని పిల్లల భారాన్ని పోషణ భారాన్ని వ్యక్తిగత ఇబ్బందులను ఏ విధంగా బాలలు ఏ విధంగా ఎదుర్కొంటారు అనే దానిపై తెలియజేశారు. ముఖ్యఅతిథిగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఉప్పలయ్య, కరుణశీల బాలల రక్షణ అధికారి, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్, ప్లాన్ ఇండియా అధికారులు సుజాత రాయి రాహుల్, విజన్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు యాదగిరి సంజీవ్, జిల్లా బాలల సంక్షేమ సమితి సిబ్బంది చైల్డ్ లైన్ సిబ్బంది ఇతరలు పాల్గొన్నారు. సుమారు పదిమంది బాల్య వివాహాల నుండి విముక్తి అయిన బాలలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## హాస్టల్లల్లో వసతులు మెరుగుపరిచే దిశగా చర్యలు

ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన నివేదికల ఆధారంగా చేగుంట మండలంలో ఎస్సీ బీసీ వసతి గృహాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అన్ని సంక్షేమ వసతి గృహాల ఆశ్రమ పాఠశాలల వార్డెన్స్ రెసిడెన్షియల్ పాఠ శాల ప్రిన్సిపాల్, గురుకులాల ఆర్సిఓలు త్వరలో సమావేశం నిర్వహించుకునిసంపూర్ణ నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు నాణ్యమైన గుణాత్మక విద్య అందించడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వసతిగృహ సంక్షేమ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

- ఫైర్ సిబ్బందిచే ప్రదర్శన

**జోగిపేట సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన కల్పిస్తూ అందోల్ మండలం అక్సాన్పల్లి గ్రామంలోని మాడల్ పాఠశాలలో జోగిపేట ఫైర్ సిబ్బందిచే ప్రదర్శన, అవగాహన కల్పించారు. ఇంటిలోని గ్యాస్ సిలిండర్లు పేలినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ రియాజుద్దీన్ టి శ్రీనివాస్ గౌడ్ ఫైర్ ఇన్స్పెక్టర్ కే వీరేశం అంజా గౌడ్ ప్రసాద్ సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు జోగిపేట ఫైర్ అధికారి శ్రీనివాస్ గౌడ్ ,అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా సి.హెచ్. రఘునందన్ రావు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్) సి. హెచ్. రఘునందన్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రఘునందన్ రావు 1995 బ్యాచ్ ఎస్సై గతంలో తెలంగాణ పోలీస్ అకాడమీలో డిఎస్పీగా విధులు నిర్వహించారు. ఇటీవల అదనపు ఎస్పీ గా పదోన్నతి పొంది, సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) గా బదిలీపై వచ్చి, బాధ్యతలు స్వీకరించారు.

## తెలంగాణ బీసీవై పార్టీలో భారీ చేరికలు

- రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేస్తాం బీసీ వై పార్టీ రాష్ట్ర నాయకులు చక్రధర్ గౌడ్

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :** బహుజనులకు అధికారం చేరువ చేసే దిశగా ముందుకు సాగుతున్న బీసీవై పార్టీ పైన ఆసక్తి చూపుతున్న వివిధ పార్టీల ముఖ్య యువనాయకులను శుక్రవారం రోజు తెలంగాణ బీసీవై పార్టీ సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ గారి ఆదేశాలనుసారం ,రాష్ట్ర నాయకులు చక్రధర్ గౌడ్ ఆధ్వర్యంలో సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు, నారాయణరావుపేట, చిన్నకోడూరు మండలంలోనీ యువకులు పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది.అతిత్వరలో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి సంబంధించిన కార్యాచరణ సిద్దంకాబోతుంది ఆ దిశగా నిర్మాణం మొదలుకాబోతుందన్నారు.



# సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి



- పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మాణయ్య

**జోగిపేట సెప్టెంబర్ 19(జనం సాక్షి)**
సర్వీస్ లోని ఉపాధ్యాయులకు టెట్ నుండి పూర్తి మినహాయింపు ఇవ్వాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య అన్నారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగ విర మణకు ఐదేళ్లకు మించి సర్వీసు ఉన్న ఉపాధ్యా యులందరూ రెండేళ్లలో తప్పనిసరిగా ఉపాధ్యా య అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుండి రిటైర్ కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1వ తేదీన ఇచ్చిన తీర్పు 2010కి ముందు దేశవ్యాప్తంగా నియామకమైన 25 లక్షల మంది టీచర్లపై ప్రభావం చూపుతుందని 20, 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడేందుకు తీర్పును పునః సమీక్షించాలని కోరారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వేసి ఉపాధ్యాయులకు అండగా నిలవాలని పిఆర్ టియు టియస్ సంఘ పక్షాన కోరారు.

# ఓటరు జాబితాలను పకడ్బందీగా నిర్వహించాలి



- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**

2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు,ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడారు. 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్,బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని,రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనుగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ నెల 24వ తేదీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డిఓ అలివేలు, తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలపై జరుగుతున్న కుట్రలు అన్యాయం

- ఎస్టీ జాబితా నుండి తొలగించాలను కోవడం దుర్మార్గం
- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే కుట్రలు చేయడం అన్యాయమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేందుకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని తీవ్రంగా వ్యతి రేకిస్తూ పిటిషన్‌ను ఉపసంహరించు కోవాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం జడ్చర్ల సిగ్నల్ గడ్డపై నిరాహార దీక్షను నిర్వహించారు. దీక్షా శిబిరానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి విచ్చేసి నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని, గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని తెలిపారు.లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనుకోవడం దుర్మార్గమని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తునామన్నారు. లంబాడి సోదరులు రిజర్వేషన్లతో ఇప్పుడిప్పుడే అభి వృద్ధి పథకంలో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించే కుట్రలు మానుకోవాలని అన్నారు. గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడారు. అనంతరం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి దీక్ష విరమణ చేయించారు. దీక్షకు మద్దతుగా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, నాగులు, కృష్ణారెడ్డి, ఇమ్ము, శ్రీకాంత్, కరాటే శ్రీను, రఘుపతి రెడ్డి, ఫకీర్ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు జహంగీర్ పాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్, జివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంగోతు లక్ష్మణ్ పవార్, సంతోష్ నాయక్, గోపాల్ నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాము నాయక్, గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్ నాయక్, దాడి లంబాడి సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ నాయక్, డివిఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కిషన్ పవర్, జిల్లా కార్యదర్శి రమేష్, నాయకులు తిరుపతి నాయక్, గాంగ్య నాయక్, గోపాల్, మాజీ ఎంపీపీ లక్ష్మి శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ రవి, తారా సింగ్, శంకర్ నాయక్, కిషన్ నాయక్, విద్యార్థులు అఖిల, పూజా, సరోజా, మౌనిక, సరిత, సింధు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ట్రాక్టర్లు సీజ్

**పాపన్నపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :**

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఠాణాకు తరలించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. నాగ్సన్ పల్లి గ్రామ శివారులో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. మండలంలో మంజీరా నది, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవన్నారు.




## చట్టాలపై అవగాహన ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జి నిహారిక




**జడ్చర్ల, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి నిహారిక తెలిపారు. శుక్రవారం జడ్చర్ల మండల పరిధిలోని నెక్కొండ గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జ్ నిహారిక లోక్ అదాలత్, ఫోక్సో చట్టం, సైబర్ క్రైమ్ లపై అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన కలిగితే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా మారగలమని, హక్కులు మాత్రమే కాకుండా కర్తవ్యాలను కూడా తెలుసుకోవాలని సూచించారు. ఆర్థికంగా నిలదొక్కుకోలేని పేదవారికి న్యాయ సేవ సంస్థ ద్వారా ఉచితంగా అడ్వకేట్లను నియమించి న్యాయం అందిస్తామ న్నారు. పాఠశాలల నుంచే పిల్లలకు చట్టాల ప్రాముఖ్యత, పౌర హక్కులు, బాధ్యతలు తెలుపాలన్నారు. చట్టాలను గౌరవించి, వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. అంతకు ముందు సోషల్ సర్వీస్ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాధురి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మాలిక్ షాకీర్, ఎస్సై బి అక్షయ్ కుమార్, న్యాయవాదులు విశ్వేశ్వర్, రాపోతుల శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, సాహితీ రెడ్డి, పురుషోత్తం రావు, పాండు కుమార్, పంచాయతీ కార్యదర్శి నస్రుద్దీన్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వేగవంతం చేయాలి

ఓటర్ల జాబితాతో సరిపోల్చి, స్పష్టమైన వివరాలను అందించాల న్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 3888 దరఖాస్తులపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఎన్ని అర్జీలు పరిష్కరించబడ్డాయి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు జారీ చేశారు. క్షేత్రస్థాయి పరిశీ లన పూర్తయిందా వంటి అంశాలను ఆర్డీవో అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూ డాలని సూచించారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. సాధా బైనామా, పీఓటీ వంటి అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటవెంటనే నోటీ సులు జారీ చేయాలని, క్షేత్రస్థాయిలో నిశిత ంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖా స్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులకు ఆమోదం తెలపాలని ఆయన అధికారులు సూచించారు. నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, డిటి రాములు, రమేష్ ఉన్నారు.

# కొంగుడులో శంకర్ దాదా ఎంబిబిఎస్

### కొల్చారం మండలంలో ఆర్ఎంపి పీఎంపీల తీరు
### అర్హతకు మించి వైద్యం
### పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



**జనం సాక్షి /కొల్చారం**

ఇలాంటి అర్హతలు లేకుండా కొల్చారంలో ఆర్ఎంపి పిఎంపి వైద్యులు పుట్టగొడుగుల లా పుట్టుకొస్తున్నారు. కనీసం పదవ తరగతి విద్యార్హత కూడా లేకుండా అర్హతకు మించి వైద్యం చేస్తున్నారు. ఏకంగా కొంతమంది ఆర్ఎంపి పిఎంపీలు ఎంబీబీఎస్ వైద్యుల ప్రిస్క్రిప్షన్ మేరకు వాడాల్సిన హైడోస్ యాంటీబయటిక్ మందులను వాడుతూ రోగుల ప్రాణాలతో ఆటలాడుతున్నారు. మరి కొంతమంది ఆర్ఎంపి పిఎంపీలు కమిషన్ల కక్కుర్తి తో మెదక్ సంగారెడ్డి హైదరాబాద్ ప్రాంతాలకు రోగులను రెఫర్లు చేస్తూ రోగుల కు అనవసరంగా పరీక్షలు చికిత్సలు చేపిస్తూ భారీ స్థాయిలో కమిషన్లు పొందుతున్నారు. కేవలం ఆర్.ఎం.పి.పి.ఎం.పి వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉండగా కొంతమంది ఆర్ఎంపి పిఎంపి వైద్యులు తమ ఆసుపత్రులలో బెడ్లు వేసి రోగులకు సెలైన్లు పెట్టడం హైడోస్ ఆంటీబయాటిక్ మందులు ఇవ్వడం ప్రెస్క్రిప్షన్ రాస్తూ తామే మందులు అమ్ముతూ రోగుల జేబులకు చిల్లులు వేస్తున్నారు. ఇంత జరిగిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నెల నెల తమకు రావలసిన ముడుపులు తమకు వస్తుండడంతో ఆర్ఎంపీ,పీఎంపి వైద్యుల ఆగడాలకు అడ్డు చెప్పడం లేదు. మండలంలోని కొంగోడు గ్రామంలో ఒక ఆర్ఎంపి వైద్యుడు ఇలాంటి శిక్షణ గాని సర్టిఫికెట్లు గాని లేకుండా హైడోస్ అంటిబయాటిక్స్ వాడుతూ రోగుల ప్రాణాలతో ఆటలాడుతున్నాడు. చిన్నపాటి సమస్యలతో తన వద్దకు వచ్చే రోగులను కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ కమిషన్లు దండుకుంటున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. గతంలో రెండు ఇద్దరు ముగ్గురు గ్రామానికి చెందిన వ్యక్తులు ఇతని చికిత్స కారణంగా చనిపోగా వారికి పెద్ద ఎత్తున డబ్బులు చెల్లించి కేసులు కాకుండా చూసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి వైద్యుల నుండి తమను కాపాడాలని గ్రామస్తులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన కొందరు పెద్దమనుషులకు డబ్బులు ఇస్తూ సదరు ఆర్ఎంపి వైద్యుడు రోగుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత వైద్యుని పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.